# నీటి బాప్తీస్మం

## నోవహు మరియు ఇతరులు విధేయతతో కూడిన విశ్వాసాన్ని ప్రదర్శించారు

**ప్రార్థన :** "తండ్రీ, ఎవరినైతే నీవు నీ వైపుకు ఆకర్షించుకొని మా సహవాసానికి అప్పగించాలనుకొంటున్నావో వారికి నీటిలో బాప్తీస్మం ఇవ్వడం ద్వారా మా సహవాసంలోకి స్వీకరించడానికి సహాయంచేయి. నీవు వాక్యంలో చెప్పినట్టుగా విశ్వాసులందరు పాపం విషయంలో మరణించి, పవిత్రమైన, నూతనమైన నిత్యజీవం విషయంలో బాప్తీస్మం ద్వారా తిరిగి జన్మించడానికి ఈ అధ్యయనం తోడ్పడేలా సహాయంచేయి."

**1. దేవుని వాక్యం మరియు ప్రార్థనలో మీ హృదయాన్ని సిద్ధ పర్చుకొండి :**

**మత్తయి సువార్త 3వ అధ్యాయం చదివి క్రింది విషయాలను కనుక్కోండి.**

- ఎటువంటి వారికి బాప్తీస్మం అవసరం ? *(1-6 వచనాలు చూడండి జవాబు : చెడ్డవారికి)*
- తాము బాప్తీస్మం పొందనవసరంలేనంత మంచివారం అనుకొనే మతాధికారులను యోహాను ఏమని సంభోధించాడు? *(7వ వచనం)*
- ఆయనకు అవసరంలేకపోయినా, యేసు ఎందుకు బాప్తీస్మం పొందాడు? *(13-15 వచనాలు చూడండి. జవాబు: సమస్తం సరియైన విధంగా జరిగించడానికి)*



- పేతురు యేసు యొక్క పునరుత్థాన శరీరాన్ని నోవహు యొక్క ఓడతో పోల్చాడు. (1 పేతురు 3:18-22)
- అయితే ఎంత పెద్ద ఓడ అయినా, విమానమైనా మనలను పరలోకానికి తీసికొనిపోలేవు. ఓడలో ప్రవేశించినందుకు దేవుడు నోవహును, అతని కుటుంబాన్ని రక్షించినట్లుగా మనలను కూడా నూతనంగా జన్మింపజేస్తాడు. ఎందుకంటే మనం పునరుత్థానం చెందిన యేసు శరీరంలో ఉన్నాం కాబట్టి.

**రోమా 6:1-14లో** క్రింది విషయాలను కనుక్కోండి.

- ఏ విషయంలో మనం మరణించాలని దేవుడు చెప్పాడు?
- మనం పాపం విషయంలో మరణించినప్పుడు బాప్తీస్మంలో ఎవరితో పాటు పాతిపెట్టబడతాం?
- మనం యేసుతోపాటు మరణించి పాతిపెట్టబడడం ద్వారా ఆయనతో ఏ విధంగా ఐక్యమౌతాం?
- మనం యేసు పునరుత్థానంలో ఆయనతోపాటు ఐక్యం కాకముందు యేసుతోపాటు ఏమి సిలువవేయబడింది.
- 6-14 వచనాలను అనుసరించి, క్రీస్తుతోపాటు మన పాత జీవితం, మన పాపస్వభావం సిలువవేయబడిన తర్వాత మన శరీరంలోని అవయవాలన్నింటిని ఏ రకమైన సాధనాలుగా అర్పిస్తాం?

**మత్తయి 28:18-28** చదివి యేసు ప్రభువు ఆరోహణం కాకముందు చివరిగా ఇచ్చిన "గొప్ప ఆజ్ఞ"ను తెలుసుకొండి?

- అందరిని తన శిష్యులుగా చేయడానికి ఏంచేయాలని యేసు తన అనుచరులకు చెప్పాడు? *(జవాబు : తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామంలో వారికి బాప్తీస్మమిచ్చి ఆయన ఆజ్ఞలన్నింటినీ బోధించాలని చెప్పాడు)*
- ఏ అధికారం ద్వారా మనం నూతన విశ్వాసులకు బాప్తీస్మమిస్తాం? *(జవాబు: 18వ వచనం, యేసు యొక్క అధికారంద్వారా)*
- ఏయే జనాంగాలలో మనం యేసుకు శిష్యులను తయారు చేయాలి? *(జవాబు: 19వ వచనం, అన్ని జనాంగాలలో మానవాళి అంతటిలో)*

**అపొస్తలుల కార్యములు 2:37-47** చదివి క్రింది విషయాలను కనుక్కోండి.

- తన సందేశం విన్న ప్రజలను, ఏం చేయమని పేతురు చెప్పాడు? *(జవాబు : 37-38 వచనాలు)*
- పశ్చాత్తాపపడి బాప్తీస్మం పొందిన వారికి పేతురు ఏ రెండు ఆశీర్వాదాలను వాగ్దానం చేసాడు?. *(38వ వచనం)*
- క్రీస్తునంగీకరించిన వారికి అపొస్తలులు ఎప్పుడు, అంటే ఎంత త్వరగా బాప్తీస్మమిచ్చారు? ఎప్పుడు తమ సహవాసంలో చేర్చుకొన్నారు? *(41-42 వచనాలు)*
- క్రొత్తగా బాప్తీస్మం పొందినవారు వెంటనే ఏం చేయనారంభిస్తారు? *(42వ వచనం)*

**అపొస్తలుల కార్యము 16:13-40** చదివి క్రింది విషయాలను కనుక్కోండి.

- యేసునందు విశ్వాసముంచి బాప్తీస్మం పొందడంలో తమ కుటుంబాలతోపాటు పాల్గొన్న ఇద్దరు వ్యక్తులెవరు? (13-15 మరియు 25-31 వచనాలు)
- యేసుపట్ల స్పందించే కుటుంబాన్ని వెంటనే కలుసుకోవాలని మనం ఎందుకు ప్రయత్నిస్తాం? (31వ వచనం) మరియు కుటుంబమంతా కలిసి ఒకేసారి బాప్తీస్మం పొందిన మరొక ఉదాహరణ అ॥కా॥ 18:8లో కూడా ఉంది.

**2. మీ జతపనివారితో కలిసి వారమంతటి కొరకు కార్యక్రమాలను తయారు చేసుకొండి.**

ఈ విధానంలో యేసుకు లోబడడం ద్వారా ఇంకా ఆశీర్వదించబడని క్రొత్త విశ్వాసులకు బాప్తీస్మమిచ్చే ఏర్పాట్లు చేయండి.

బాప్తీస్మం యొక్క ఆవశ్యకతను గుర్తించని నూతన విశ్వాసులను దర్శించండి. వారికి దాని ప్రాముఖ్యతను వివరించి బాప్తీస్మానికి ఏర్పాటు చేయండి.

మీరు ఎవరికైనా సువార్తనందించినప్పుడు వారు తమ పాతనమ్మకాలు మరియు పాత జీవిత విధానం నుండి వైదొలిగి క్రీస్తులో తిరిగి జన్మించాలని చెప్పండి. వారి విశ్వాసం మరియు పశ్చాత్తాపాలను అనవసరమైన కాలయాపన లేకుండా వెంటనే బాప్తీస్మం ఇవ్వడం ద్వారా నిర్ధారించండి. వారితో మీరొక క్రొత్త సహవాసాన్ని ప్రారంభించవచ్చు.

ఒకవేళ బహిరంగంగా బాప్తీస్మమివ్వడం ప్రమాదకరమైతే ఫిలిప్పు ఐతియోపియుని కిచ్చినట్టుగా వారికి ప్రత్యేకంగా బాప్తీస్మమివ్వండి (అ॥కా॥ 8:27-40) లేదా పౌలు ఫిలిప్పీయుడైన జైలు అధికారి మరియు అతని కుటుంబానికి ఇచ్చినట్టుగా ఇవ్వండి, (అ॥కా॥ 16:29-34)

బాప్తీస్మం తీసుకొనే సమయంలో కొంత మంది తమ పేర్లు మార్చుకోవడానికి ఇష్టపడతారు.

**3. ఆరాధన సమయం కొరకు కార్యక్రమ ప్రణాళిక తయారుచేసుకొండి.**

ప్రస్తుత అవరాలకు మరియు స్థానిక అచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

నోవహు ఏ విధంగా దేవునికి లోబడి ఓడను నిర్మించాడో, ఆ విధంగానే మనం యేసుకు లోబడాలని వివరించండి.

ఆదికాండం 6-9 అధ్యాయాల నుండి నోవహు కథను క్లుప్తంగా వివరించండి.

పునరుత్థానం పొందిన యేసు శరీరం ఏ విధంగా ఓడను పోలివుందో వివరించండి.

పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న నోవహు నాటికను పెద్దల ముందు ప్రదర్శించాలి. అలాగే తాము ముందుగా సిద్ధపర్చుకొన్న ప్రశ్నలను కూడ వారు పెద్దలనడవచ్చు.

**రోమా 6:1-14** ఆధారంగా, మనం బాప్తీస్మం పొందినప్పుడు యేసుతోపాటు మరణించి తిరిగి నూతనంగా జన్మిస్తామని వివరించండి.

**మత్తయి 3వ అధ్యాయం** నుండి బాప్తీస్మమిచ్చు యోహానును గూర్చి వివరించండి. (పాఠం మొదటి భాగం)

- మతాచారాలను జాగ్రత్తగా పాటించే కొందరిని కాదని యోహాను చెడ్డవారికి ఎందుకు బాప్తీస్మమిచ్చాడు?
- యేసు ఎందుకు బాప్తీస్మం పొందాడు?

సర్వ జనాంగాలలో శిష్యులను తయారు చేయమని యేసు ఎలా చెప్పాడో వివరించండి. **మత్తయి 28:18-20** (మొదటి భాగం చూడండి)

రక్షణ పొందాలని ఆశించే వారికి పేతురు ఏం చెప్పాడో వివరించండి. **అ॥కా॥ 2:37-41** (మొదటి భాగం చూడండి)

అపొస్తలులు కుటుంబమంతటికీ ఎలా బాప్తీస్మమిచ్చేవారో వివరించండి. **అపొస్తలుల కార్యములు 16:31** అలాగే యేసును అంగీకరించాలని ఇష్టపడే వ్యక్తి కుటుంబాన్ని మనం వెంటనే కలుసుకోవాలని ఎందుకనుకొంటామో వివరించండి. (మొదటి భాగం చూడండి)

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి **ఆదికాండం 8:14-22** చదివి నోవహు తర్వాతి క్రొత్త ప్రపంచం ఒక నిర్దోషియైన జంతు బలితో రక్తం చిందించబడడం ద్వారా ప్రారంభమైందనీ సిలువ మీద యేసుచేసిన బలియాగం ఆ అవసరాన్ని శ్వాశతంగా తీర్చివేసి ఆ తర్వాత మరేబలీ అర్పించవల్సిన అవసరం లేకుండా చేసిందని వివరించాలి.

**కంఠత వాక్యం : అపొస్తలుల కార్యములు 2:38**.

2 రాజులు 5వ అధ్యాయం నుండి **సిరియా సైన్యాధిపతియైన నయమాను కథను** చెప్పండి లేదా నాటికగా ప్రదర్శించండి.

- దేవునికి లోబడడం అతడెలా నేర్చుకొన్నాడో వివరించండి.
- నిజానికి యోర్దానునది నయయాను కుష్ఠురోగాన్ని నయం చేయనట్టే బాప్తీస్మంలో నీరు మన పాపాలను కడగదని వివరించండి. దేవుడే అది చేస్తాడు.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net